**గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము**

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 07-06-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-06-07 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-06-08 | 2022-06-09 | 2022-06-10 | 2022-06-11 | 2022-06-12 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 10.0 | 6.0 | 8.0 | 2.0 | 12.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.6 | 36.8 | 37.4 | 38.2 | 35.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.4 | 25.8 | 25.2 | 25.6 | 24.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 64 | 63 | 65 | 64 | 67 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 48 | 46 | 45 | 47 | 48 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 4.0 | 6.0 | 6.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 260 | 250 | 280 | 260 | 250 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 6 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 35-38 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ విత్తుటకు ఇంకా సమయమున్నందున వర్షం కురిసి నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున కళ్ళాల్లో ఉన్న ధాన్యాన్ని భద్రపరిచి పక్వ దశలో ఉన్న పండ్ల కోతలు చేపట్టాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టెబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యురాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రాముల చొప్పున వెదజల్లుకోవాలి. • నారు మడులు గట్టిగ వున్నప్పుడు నారు తీత కష్టమై వేరు తెగే అవకాశం ఉన్ననందున నారు పీకే వారం రోజుల ముందర సెంటుకు 4-6 కిలోల జిప్సంను వేసుకొని ఆ తరువాత నారు తీయాలి |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. పురుగు ఉధృతిని గమనించడానికి ప్రతి 300 చ.మీ.కు ఒకటి చొ.న. దీపపు ఎరలను అమర్చుకొని పురుగు ఉధృతిని బట్టి స్పైనోసాడ్ 0.25 మి.లీ./లీ. (లేక) ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/ భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| భూమి తయారీ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున లోతు దుక్కులు చేసేందుకు తగినంత తేమ ఉన్నట్లయితే రెండు మడకల రెక్క నాగలి   పళ్ళ నాగలి ఉపయోగించి లోతు దుక్కులు చేసుకుని తదుపరి సబ్ సాయిలర్ తో ప్రతి 2 మీటర్లకు ఒక సాలు చేయడం వల్ల 45-60 సెం  లోతు వరకు భూమి లోపలి పోరా పెకిలించబడి వర్షాకాలంలో నీరు బాగా ఇంకి తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉండే అవకాశం ఉంటుంది. |